ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 27 మే, 2026 | పేజీలు : 06


## రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి: ఏసిపి



**ప్రజాపక్షం/రాయపర్తి:** రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మండల పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సి లింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసిపి నర్సయ్య మాట్లాడుతూ రౌడీ షీటర్లు ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడవద్దని అన్నారు. సత్ప్రవర్తన కలిగి ఉండి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. మండలంలో పంచాయతీలు, సెటిల్మెంట్లు లాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐలు సాయిబాబు, రామారావు, రాజేందర్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ సంపత్, సుమన్, అనిల్ కుమార్, ప్రవీణ్, సునీత, నవ్య, తదితరులు పాల్గొన్నారు.

## పివి విజ్ఞాన కేంద్రం పనులు
# వేగవంతంగా పూర్తి: కలెక్టర్

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలో నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రం అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం మాజీ ప్రధానమంత్రి దివంగత పాములపర్తి వెంకట నరసింహారావు స్వగ్రామమైన వంగరలో నిర్మాణంలో ఉన్న పీవీ విజ్ఞాన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా పీవీ స్ఫూర్తి వనంలోని ఫోటో గ్యాలరీ, సైన్స్ మ్యూజియం, సమావేశ మందిరాన్ని సందర్శించిన కలెక్టర్, అసంపూర్తిగా ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయాలని పర్యాటక శాఖ, కుడా అధికారులకు సూచించారు. తాగునీటి పైపులైన్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 28 నాటికి అన్ని పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని పేర్కొన్నారు.అనంతరం మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగృహంలో ఏర్పాటు చేస్తున్న ఫోటో మ్యూజియాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.పీవీ నరసింహారావు రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా పనిచేసిన కాలంలో జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులతో దిగిన అరుదైన ఫోటోలను కుటుంబ సభ్యులతో కలిసి పరిశీలించారు. వివిధ సందర్భాల్లో దిగిన ఫోటోల ప్రాముఖ్యతను పీవీ



కుటుంబ సభ్యులు పీవీ ప్రభాకర్ రావు, ఎమ్మెల్సీ సురభి వాణి దేవి, పీవీ మదన్ మోహన్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు.అదేవిధంగా వివిధ దేశాల నుంచి పీవీ నరసింహారావుకు లభించిన పురస్కారాలు, ఆయన రచించిన పుస్తకాలను కలెక్టర్ పరిశీలించారు. ముందుగా పీవీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, స్థానిక తహసీల్దార్ రాజేష్, పర్యాటక శాఖ డీఈ ధనరాజ్,

# జిల్లాలో గాలివాన బీభత్సం

### పిడుగుపడి యువ రైతు దుర్మరణం
### ఈదురు గాలులతో ఇంటి మీద పడ్డ చెట్టు



**ప్రజాపక్షం/భూపాలపల్లి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో యువ రైతు దుర్మరణం చెందిన సంఘటన జయశంకర్ జిల్లా రేగొండ మండలంలో మంగళవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే జయశంకర్‌జిల్లా రేగొండ మండలం లింగాల గ్రామానికి చెందిన తిప్పారపు రాజు 34 అనే రైతు తన వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లి వస్తున్న క్రమంలో ఒక్కసారిగా గాలివాన బీబత్సం సృష్టించి ఉరుములు మెరుపులతో ఒకేసారి పిడుగుపాటుకు గురై రైతు మృతి చెందాడు. ఆయన మృతితో లింగాల గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి,ఈదురు గాలులతో ఇంటి మీద పడ్డ చెట్టు రేగొండ మండలం కొడవటంచలో కొడపాక రాజయ్య ఇంటిమీద పెద్ద చెట్టు కూలడంతో పైకప్పు



రేకులు విరిగి పెద్ద ప్రమాదం తప్పింది అదే విధంగా రేగొండ మండలం గుడపల్లి గ్రామంలో గాలి దుమారానికి చెట్టు విరిగి గుండె నారాయణ, గుండె రవి ఇంటిపై పడి రేకులు గోడలు ధ్వంసం అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడ్డాయి. ముఖ్యంగా ఘ్యంగా, చిట్యాల, రేగొండ మండలాల్లో వడగళ్ల వాన బీబత్సం సృష్టించింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రం
# ఆకస్మిక తనిఖీ: కలెక్టర్



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం మండలంలోని కూనూరు గ్రామంలో గల పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో టోకెన్ జారీ నుంచి మిల్లులకు తరలింపు వరకు ప్రతి అంశాన్ని పారదర్శకంగా నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టోకెన్ పొందిన రైతుల సంఖ్య, ప్రతి టోకెన్‌కు అనుగుణంగా ఎన్ని లారీలు, ట్రాక్టర్లు పంపించారో స్పష్టమైన రికార్డులు నిర్వహించాలన్నారు. ధాన్యం రవాణా ఆలస్యం కాకుండా ట్రక్కులు, డీసీఎంల ద్వారా వేగంగా తరలించాలని, లక్ష్యంగా నిర్ణయించిన రవాణా ప్రక్రియను పూర్తి చేయాలని కేంద్ర నిర్వాహకులకు సూచించారు. ధాన్యం నిల్వ కాకుండా కేంద్రాల నిర్వహణ సమర్థంగా ఉండాలని సూచించారు. ఈ క్రమంలో రెండు లారీలను తక్షణమే ఈ కేంద్రానికి పంపించాలని ఆర్డీవోకు సూచించారు. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కొనుగోలు కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ వేగవంతమైన చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

## ఓటర్ల జాబితానే ఎన్నికల్లో
# గెలుపుకు తొలి అడుగు: ఎంపి

### డాక్టర్ కడియం కావ్య

**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన భూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్‌ఏ) అవగాహన సదస్సులో శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య రూపొందించిన "భూత్ లెవల్ ఏజెంట్స్ సంక్షిప్త సమాచారం హ్యాండ్‌బుక్" ను ఆవిష్కరించి, బిఎల్ ఎలకు, డివిజన్ ఇంచార్జ్‌లకు అందజేశారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రతి ఓటరుతో ప్రత్యక్ష సంబంధాలు పెంపొందించుకుంటూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో బీఎల్‌ఏలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో ఓటర్ల జాబితాల్లో జరుగుతున్న మార్పులను గమనించాలని, రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి బీఎల్‌ఏ వద్ద తాజా ఓటర్ల జాబితా ఉండాలని, కొత్త ఓటర్ల నమోదు, తొలగింపులు, అనుమానాస్పద ఓట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.బీఎల్‌ఏలు, బీఎల్‌ఓలతో కలిసి వచ్చే మూడు నెలలు డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, ఓటర్ల జాబితానే ఎన్నికల్లో గెలుపుకు తొలి అడుగు అని పేర్కొన్నారు. "మన ఓటును మనమే కాపాడుకోవాలని, ప్రతి బీఎల్‌ఏ ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలి" అని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎల్‌ఏ లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఎమ్మార్ ఓలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/ నర్సంపేట : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుచేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని టిజి రెడ్కో జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ అన్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పిఎం సైర్యఘర్యోజనపై అవగాహన సదస్సును పట్టణంలోని సిటిజన్ క్లబ్ లో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిజి రెడ్కో జిల్లా మేనేజర్ గంధం రాజేందర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం తమ ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుని సూర్యశక్తిని విద్యుత్ శక్తిగా మార్చుకుని స్వయంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ యోజన కింద 1 కిలోవాట్కు రూ.30 వేల, 2 కిలోవాట్లకు రూ.60 వేల, 3 కిలోవాట్లకు రూ.78 వేల వరకు సబ్సిడీ అందిస్తున్నారు. పిఎం కుసుమ్ పథకం ద్వారా రైతులు తమ వ్యవసాయ భూముల్లో సోలార్ విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేసుకుని స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఒక మెగావాట్ సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సుమారు 3.5 నుంచి 4 ఎకరాల భూమి అవసరమవుతుందని, ఆ భూమి సమీప సబ్స్టేషన్కు 5 కిలోమీటర్ల పరిధిలో ఉండాలని చెప్పారు. ఒక మెగావాట్ ప్లాంట్ ఏర్పాటు వ్యయం సుమారు రూ.3.5 కోట్ల వరకు ఉంటుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్పత్తి అయ్యే విద్యుత్ను 25 సంవత్సరాల పాటు కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటోందని, రుణ సదుపాయాలు కూడా కల్పించునున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులు సంవత్సరానికి రూ.50 లక్షల నుంచి రూ.52 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. బాల్య వివాహం చేయడం వల్ల తల్లి మానసిక శారీరక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తల్లి బిడ్డలకు తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్, మున్సిపల్ కమిషనర్ భాస్కర్, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అరుణ, పారిజాతం, మున్సిపల్ కౌన్సిలర్స్ బాణాల ప్రసన్న, రజిత, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి,మెప్మా సిఎల్ఆర్పి లు రామగిరి మాధవి, డి.సుమలత, ఆర్పిలు, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, గౌసియా, వాణి, అన్నపూర్ణ, మాధవి పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లి గుడి నిర్మాణానికి రూ.10వేల విరాళం

ప్రజాపక్షం/రాయపర్తి: మండలంలోని ఊకల్ గ్రామ పరిధిలోని నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ తల్లి గుడి నిర్మాణ పనులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించిన రూ.10వేల విరాళాన్ని మంగళవారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు లేతాకుల రంగారెడ్డి ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి ప్రసాద్, కృష్ణమూర్తి, అజ్మీర నాగేందర్, కిషన్, హరిసింగ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జిఒ ఆఫీస్ బేరర్లకు బదిలీల్లో మినహాయింపు ఇవ్వాలి

ప్రజాపక్షం/హనుమకొండటౌన్: టిఎన్జిఒ యూనియన్ కార్యవర్గ అత్యవసర సమావేశం జిల్లా కలెక్టరేట్లోని టిఎన్జిఒ భవన్లో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈసమావేశంలో బదిలీల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించడం జరిగింది.ఈసందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగుల బదిలీలపై ప్రభుత్వం నిషేధం సడలించిందని పేర్కొంటూ ప్రభుత్వ గుర్తింపు సంఘాల బాధ్యులకు బదిలీల్లో మినహాయింపు ఇవ్వడం జరిగిందని గతంలో కూడా గుర్తింపు సంఘమైన టిఎన్జిఒస్ యూనియన్ బాధ్యులకు బదిలీల్లో మినహాయింపు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా టిఎన్జిఒస్ యూనియన్ ఆఫీస్ బేరర్లకు బదిలీల్లో మినహాయింపు ఇవ్వాల్సిందిగా సంబంధిత జిల్లా అధికారులను కోరడం జరిగిందని పేర్కొన్నారు.కొంతమంది అసత్య ఆరోపణలతో అధికారులను తప్పుదోవ పట్టిస్తూ టిఎన్జిఒ బాధ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, టిఎన్జిఒస్ నేతలు లక్ష్మీప్రసాద్, సలీం, రాజమౌళి, రాజేష్ఖన్నా, రాజేశ్వర్రెడ్డి ,రాజీవ్, అశోక్, వెంకన్న, శ్రీనివాస్, పృథ్వీ, పైడి రాజు, రఫీ, ప్రణీత్, నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉపకారవేతనాల దరఖాస్తులకు గడువు పొడగింపు

ప్రజాపక్షం/జనగామ టౌన్: 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఉపకార వేతనాల కోసం ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 31వ తేదీ వరకు అవకాశం కల్పించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి విక్రమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన ఎస్సీ విద్యార్థులు సంబంధిత ధృవపత్రాలతో ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసు కోవాలని సూచించారు. తెలంగాణ ఈ పాస్ వెబ్ సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈనెల 31లోగా దరఖాస్తులను చేసుకోవాలన్నారు.

## నేడు మహిళా ఉద్యోగినులకు అవగాహన కార్యక్రమం

ప్రజాపక్షం/జనగామటౌన్: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం 2013 గురించి జిల్లాలోని మహిళా ఉద్యోగులందరికీ అవగాహన నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా సంక్షేమాధికారి బెన్షాలోమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కావున జిల్లాలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగినులందరు ఈ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు.

# బక్రీద్ పండుగ వేళ విజుబుల్ పోలీసింగ్ వుండాలి




ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :బక్రీద్ పండుగ రోజున ప్రార్థన స్థలాల్లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, విజుబుల్ పోలీసింగ్ వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులతో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ కార్యాలయము నుండి నిర్వహించిన ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ బక్రీద్ పండుగకు సంబంధించిన అంశంపై ముచ్చటిస్తూ బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరిగేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాల్సి వుంటుందని. ముఖ్యంగా గోవుల పరిరక్షణకై పోలీస్ చెక్ పోస్టుల అప్రత్తంగా విధులు నిర్వహించాల్సి వుంటుందని. చెక్పోస్టులను ఏర్పాటు చేసిన నాటి నుండి ఇప్పటి వరకు 11 కేసులు నమోదు కాబడ్డాయని, గతంలో కన్నా అధికమని. పండుగకు దృష్టిలో వుంచుకొని స్టేషన్ అధికారులు పీస్ కమిటీ సమావేశాలను ఏర్పాటు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే సంతల్లో జరిగే మగ జీవాల విక్రయాలపై పోలీసుల ప్రత్యేక దృష్టి పెట్టాలని, గతంలో మత ఘర్షల్లో పాల్గొన్న పాత నేరస్తులను బైండోవర్ చేయడంతో, సోషల్ మీడియా నజర్ పెట్టాలని, తప్పుడు ప్రచారం చేసేవారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రధానం పండుగ రోజును దృష్టిలో వుంచుకోని పోలీసులు మరింత అప్రమత్తంగా వుండాలని. ముఖ్యంగా వధశాల్లో అపరిశుభ్రంగా లేకుండా, ఎప్పటికప్పుడు వ్యర్థాలను తోలగించడంతో పాటు, వాటిని ఎక్కడపడితే అక్కడ డంపు చేయకుండా స్థానిక మున్సిపల్ సమన్వయంలో పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. రైతులు నష్టపోకుండా జాగ్రత్త పడాలి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ధాన్యం నిల్వలు, రైతుల చెల్లింపులు, ధాన్యం రవాణా, గోదాముల నిల్వ సామర్థ్యంపై పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ధాన్యం సేకరణ వేగం జరిగేందుకు తీసుకోవాల్సిన చర్యలతో పాటు, రవాణా అవసరమైన లారీల ఏర్పాటుకై పోలీస్ కమిషనర్ అధికారులకు పలుసూచనలు చేసారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, దారకవిత, ఏసిపిలు జితేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మద్దెల బాబు కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజాపక్షం/పరకాల : నాగారంలో మద్దెల బాబు దశదిన కర్మ కార్యక్రమం రోజున బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల మండల పార్టీ అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో, నాగారం గ్రామ సర్పంచ్ ఎరుకొండ రమాదేవి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ గుండెబోయిన నాగయ్య నేతృత్వంలో ఆర్థిక సహాయం అందించారు. బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు, పార్టీ కుటుంబ సభ్యులు, గ్రామంలోని అన్నీ వర్గాల ప్రజలు కార్యకర్తలు కలిసి రూ. 1,00,000 అక్షరాల ఒక లక్ష రూపాయలు మద్దెల బాబు కుటుంబం సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి మద్దెల బాబుకు నివాళ్లు అర్పించి వారి కుటుంబం సభ్యులను ఓదార్చడం జరిగింది. అలాగే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మద్దెల బాబు కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, వారి పిల్లల చదువులకి తప్పకుండ సహాయం అందిస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ఎరుకొండ ఆనందం, మాజీ ఎంపీటీసీ ఎరుకొండ సంతోషం, వార్డు సభ్యులు జూపాక కార్తీక్, పసుల కావ్య మధుకర్, పల్లెర్ల విద్యాసాగర్, పెరమాండ్ల సరిత శ్రీనివాస్, అరే లక్ష్మి సాంబరెడ్డి, తూముల ప్రవీణ్, గంద్రకోట తిరుపతి, జాలిగపు సంకీర్తన రాజు, అమ్మ బాబు,బీఆర్ఎస్ గ్రామనాయకులు చిట్టిరెడ్డి రత్నాకర్ రెడ్డి, కునాటి శ్రీనాథ్ రెడ్డి పసుల సుధాకర్ కుండే భద్రయ్య, కొత్త రవీందర్ రెడ్డి వరికోల్ భద్రయ్య వంగ రాజు, పసుల సంపత్ అల్లే రాజకుమార్, పొలకుర్తి దిలీప్, పోతారాజు మనోజ్, తదితరులు, పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నెక్కొండలో రూ.12లక్షల సైడ్ డ్రైయినేజీ పనులకు శ్రీకారం



ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ పట్టణ కేంద్రంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా సుమారు రూ.12లక్షల వ్యయంతో చేపట్టనున్న సైడ్ డ్రైయినేజీ నిర్మాణ పనులను టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ప్రారంభించారు. దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో అలవాల స్వామి ఇంటి దగ్గర నుండి రాజ్ మహ్మద్ ఇంటి వరకు ఈ డ్రైయినేజీ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులను పూర్తయితే స్థానిక ప్రజలకు మురుగు నీటి సమస్య నుండి ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సింగం ప్రవణి ప్రశాంత్, రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, నర్సంపేట ఏఐపి బండి శివకుమార్, వార్డు సభ్యులు మోటం మౌనిక కృష్ణం రాజు, వద్దూరి కుమార్, డాక్టర్ కుమారస్వామి, తాటికాయల యాకయ్య, చల్ల కిషన్ రెడ్డి, పలుసం ముత్తయ్య, పొలిశెట్టి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు సర్వాయి పాపన్న విగ్రహానికి రంగులు

ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ సెంటర్లో ఏర్పాటు చేసిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి ఎట్టకేలకు రంగులు వేశారు. కొంతకాలం క్రితం స్థానం ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించిన ఈ విగ్రహం అనంతరం నిర్లక్ష్యానికి గురైందనే విమర్శలు వినిపించాయి. విగ్రహానికి వేసిన రంగులు ఊడిపోవడం, పెచ్చులు బయటపడడం వలన విగ్రహం హీనస్థితికి చేరిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు ప్రజల్లో చర్చ నడవడంతో పాటు స్థానికంగా స్పందనలు వ్యక్తమయ్యాయి. తాజాగా గౌడ సంఘ నాయకులు, యువకులు ముందుకు వచ్చి విగ్రహానికి కొత్తగా రంగులు వేయించడంతో సర్వాయి పాపన్న విగ్రహం మరల కళకళలాడుతోంది. హమ్మయ్య...మొత్తానికి పాపన్నకు కళలు వచ్చాయంటు స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## వరంగల్లో 11.11 లక్షల కుటుంబాలకు రూ.5లక్షల బీమా

ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ బీమా పథకం ద్వారా 11,11,401 కుటుంబాలకు రూ.5లక్షల బీమా రక్షణ కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పథకం జూన్ 2 నుండి అమల్లోకి రానుంది. 18 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల అర్హులైన ప్రతి వ్యక్తికి ఏడాదికి రూ.3509 ప్రీమియంతో బీమా సౌకర్యం అందించనున్నారు. జిల్లాలో పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారని పేర్కొన్నారు. పంజాబ్ జిల్లాలో 266676 రేషన్ కార్డుదారులు ఉన్నారని ఒక్కో కార్డులోని అర్హత గల వారందరికి ఈ పథకం వర్తిస్తుందని సమాచారం. నెక్కొండ మండలంలో 39 గ్రామ పంచాయతీలో 35 రేషన్ షాపులలో రేషన్ కార్డుల సంఖ్య 19485 ఉంది. ఒక్కో రేషన్ కార్డుకు ఇద్దరు చొప్పున మొత్తం 28970 అవుతుంది. వీరందరికి ఇందిరమ్మ బీమా పథకం వర్తిస్తుంది.

## మానవత్వం చాటుకున్న జికె ఫౌండేషన్

ప్రజాపక్షం/రాయపర్తి: మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీకి చెందిన గారే వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న జికె ఫౌండేషన్ చైర్మన్ గారే వెంకటేష్ మంగళవారం వెంకన్న చిత్రపటానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి జికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కెజిల బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గారే సందీప్, గారే శ్రీనివాస్, వార్డు మెంబర్లు గారే కళ్యాణి విష్ణు, గారే యాకుబ్, యూత్ సభ్యులు గారే వెంకన్న, గారే కుమార్, గారే బాబు, గారే మహేందర్, గారే మధు మాస్టర్, గారే భగత్, గారే రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా భద్రత, రక్షణ వారోత్సవాల సందర్భంగా బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ వెల్నెస్ కో ఆర్డినేటర్ రవి కుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై పడే ప్రభావాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, రవి, బాలమ్మ, ఎంపీడీవో, ఎస్ఐ సృజన్ కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సావిత్రి, శ్రీదేవి, సూపరింటెంట్ పుష్పలత, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ వ్యక్తిగత వేధింపులకు నిరసనగా



**ప్రజాపక్షం/జనగామ:** జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా వ్యక్తిగత వేధింపులకు నిరసగా జనగామ పట్టణానికి చెందిన హై కోర్టు న్యాయవాది ఎండి సాధిక్ అలీ తన ఇంట్లో ఆమరణ దీక్షకు దిగారు. అధికారులు తన ఇళ్లు, పాఠశాలను కొలతలు వేస్తూ మానసికంగా హింసించడాన్ని నిరసిస్తూ మంగళవారం సాయంత్రం 5 గంటలకు ఇంట్లోనే ఆమరణ దీక్ష చేపట్టగా పలువురు పరామర్శించారు. సాధిక్ అలీ ఇటీవల జనగామ పట్టణానికి చెందిన కత్తుల రాజారెడ్డి కేసు వాదించగా ఆయన వ్యవసాయ శాఖకు ఇచ్చిన వస్తు సామగ్రి బిల్లు చెల్లించనందుకు గాను అగ్రికల్చర్ కార్యాలయంలో సామాగ్రిని జప్తు చేసుకోవాలని కోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. దీనిపై కలెక్టర్ సీరియస్ కావడంతో పాటు తాను ఉండగా సామాగ్రిని జప్తు చేసుకోవద్దు అంటు హెచ్చరించారు. దీనితో పాటు టీ స్టాల్ తొలగింపు, వాహనాల్ని లోనికి రాణివ్వక పోవడం వంటి వాటిపై సాధిక్ అలీ స్పందించారు. పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ బాధితుల కమిటి ఏర్పాటు చేయగా సాధిక్ అలీ కన్వీనర్‌గా ఇటీవల మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్లారు. ఈ పరిణామాల నేపథ్యంలో తను ఇంఛార్జీగా ఉన్న వినియోగదారుల సమాచార కేంద్రాన్ని మూసివేయాల్సిందిగా ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని సాధిక్ అలీ వివరించారు. మంగళవారం 20 మంది మున్సిపల్ సిబ్బంది వచ్చి తన ఇంటిని కొలతలు వేయడం, 90 ఏళ్ల వృద్ధుడైన తన తండ్రి గోరేమియా ఎందుకు కొలతలు వేస్తున్నారని అడగగా నీకేం సంబందం అంటు మందలించడం వంటివి జరిగాయన్నారు. జిల్లా కలెక్టర్ తనపై వ్యక్తిగత దాడులకు దిగి మున్సిపల్ సిబ్బందితో తన ఆస్తులపై కొలతలు వేసి తన కుటుంబాన్ని మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కలెక్టర్ కక్ష సాధింపు చర్యలకు నిరసనగా తాను ఆమరణ దీక్ష చేపడుతున్నట్లు వివరించారు. దీక్షను సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల శేఖర్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, కమిటి సభ్యులు బూడిద గోపి, టిఆర్ఎస్ పట్ట నాయకులు ఎండి సాజిద్ కమర్, ఎండి యాకూబ్ పాషా సల్మాన్ హమీర్ తదితరులు మద్దతు ప్రకటించారు.

# నూతన అంగన్వాడీ భవనం ప్రారంభం



**ప్రజాపక్షం/ సంగెం :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల రెండవ రోజు సందర్భంగా సంగెం మండలం గుంటూరుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.8 లక్షలు, సీడీపీఓ ఆధ్వర్యంలోని 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.4 లక్షల వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో ఈ భవనం నిర్మించారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్త అంగన్వాడీ భవనం ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వరంగల్ జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా స్నేహ కార్యక్రమం ప్రారంభిస్తే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలులోకి వచ్చింది అన్నారు. మహిళలు, కౌమార దశలో ఉన్న చిన్నారుల సంక్షేమానికి "స్నేహ" కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, బాలికలకు అవసరమైన సేవలను ఒకే వేదికపై అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. ప విద్యా వ్యవస్థ బలోపేతంతో పాటు చిన్నారుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ విజయలక్ష్మి డి డబ్ల్యూ రాజమణి ఖిలా వరంగల్ తాసిల్దార్ ఇక్బాల్ ఎంపీడీవో రమేష్ గుంటూరుపల్లి సర్పంచ్ సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మరణించిన రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి



**ప్రజాపక్షం/వరంగల్:** గుండెపోటుతో మరణించిన రైతు కుటుంబానిని ప్రభుత్వ ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్, అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి వినతిపత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని అలంకానిపేట గ్రామానికి చెందిన పెద్ద వెంకటేశ్వర్లు అనే రైతుకు నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నదని, మూడు ఎకరాల్లో వరి పంట పండించి పిఏసిఎస్ సొసైటీ కొనుగోలు సెంటర్‌కు వరి ధాన్యాన్ని 15 రోజులకు ముందే తీసుకొచ్చి ఆరాబోశాడని, మాశ్చర్ వచ్చిందని ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కొనుగోలు సెంటర్ సిబ్బంది చుట్టు ప్రతి రోజు వెంకటేశ్వర్లు ఉదయం నుండి రాత్రి 11, 12 గంటల వరకు ఉంటూ తన వరి ధాన్యం వద్దే ఉండేవాడన్నారు. ఎండల తీవ్రతను తట్టుకోలేక ఈనెల 17వ తేదీన సాయంకాలం గుండెపోటుతో మరణించాడని కొనుగోలు సెంటర్ వద్దే కుప్పకూలిపోయి మృతిచెందాడన్నారు. కావున ఇతనికి ఉండబడిన బ్యాంకు అప్పులను మాఫీ చేస్తూ ఇతని కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో అఖిల భారత కిసాన్ సంఘటన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ సుధమల్ల భాస్కర్, రైతు సంఘం జిల్లా నాయకులు మొకిడే పీరయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో దళిత సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట మండల కేంద్రంలో మంగళవారం దళిత సంఘాల అద్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. బాధితులు తమకున్న సమస్యలను వివరిస్తూ ధరఖాస్తు ఫారాలు, రికార్డులు అందజేశారు. భూసమస్యలు, హాస్పిటల్, గ్రామ పంచాయతి వివాదాలు, ప్రైవేటు ప్లాట్ల సమస్యల పరిష్కారానికి బాధితుల పక్షాన నిలబడి పోరాడేందుకు జేఏసీగా ఏర్పడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రకటించారు. ఈసమావేశంలో దళిత సంఘాల నాయకులు పాతూరి రాజు, దుబాషి సంజీవ్, ఉప్పన్నగారి మురళి, మాసాయిపేట మల్లేశం, శ్యామల అశోక్, లద్ద నర్సింలు, దండోల్ల సామెల్, సిద్ధరాములుతో పాటు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష కౌన్సిలర్ల ఆరోపణలు అవాస్తవం

**ప్రజాపక్షం/నర్సాపూర్:** ప్రతిపక్ష పార్టీలకు చెందిన బిఆర్ఎస్ బిజెపికి చెందిన కౌన్సిలర్లు సోమవారం తన పై, తన భర్త పై చేసిన ఆరోపణలో ఎటువంటి వాస్తవం లేదని అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 15 కోట్లు మంజూరు అయిన ట్లు తెలిపారు. ఈ నిధుల్లో కోటి 20 లక్షలు కోమటికుంట సుందరీకరణకు కేటాయించగా మిగతా నిధులు అన్ని వా ర్డుల్లో అభివృద్ధి పనుల కోసం కేటాయించడం జరిగిందన్నారు. అయితే కోమటికుంట సుందరీకరణ పనుల కోసం మూడుసార్లు టెండర్ పిలువగా పనులు చేసేందుకు ఎవ రు కూడా ముందుకు రాలేదని అన్నారు పట్టణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కోమటికుంట ను సుందరీకరణ చేసేందుకు తన భర్త ముందుకు వచ్చి పనులు ప్రారంభించారని తెలిపారు. అభివృద్ధి చేస్తున్న పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లు తనపై తన భర్త పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. వారు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని ఏ విచారణ కైనా తను సిద్ధమే అన్నారు. గతంలో తన భర్త పట్టణంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అయినా ఇప్పటివరకు కూడా వాటికి సం బంధించిన బిల్లులు రాలేదని అన్నారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లు తనపై తన భర్త పై ఎన్ని దుష్ప్రచారాలు చేసిన నర్సాపూర్ పట్టణ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని అన్నారు. అన్ని వార్డులు సమానమేనని అన్ని వార్డులను సమాన అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లు ఆరోపణలు చేసే కంటే పట్టణ అభివృద్ధికి తనకు సహకరించాలని ఆమె కోరారు.

# ఎండ వేడికి బైక్ దగ్ధం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలో మంగళవారం ఎండ తీవ్రతకు ఓ ద్విచక్రవాహనం అగ్నికి ఆహుతైంది. జనగామ నుంచి బచ్చన్నపేట వచ్చిన యువకుడు బస్టాండ సమీపంలోని చందు హోటల్ వద్ద బైక్ నిలిపిన కొద్ది సేపటికే మంటలు చెలరేగాయి. స్థానికులు వెంటనే నీళ్లు పోసి మంటలను అదుపులోకి తెచ్చినా అప్పటికే బైక్ పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో యువకుడు వాహనం దిగిపోవడంతో ప్రాణాపాయం తప్పింది.

# ఫ్యాకల్టీ దరఖాస్తులకు ఆహ్వానం

**ప్రజాపక్షం/వేలేరు:** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హసన్‌పర్తి, వేలేరు, వంగర, నెక్కొండ, కొడకండ్ల, బండారుపల్లి గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న వివిధ సబ్జెక్టులు బోధించేందుకు అధ్యాపకుల నియామకం కోసం జూన్ 3 వతేదీన ఎర్రగట్టుగుట్ట హసన్‌పర్తి పాఠశాల,కళాశాలలో డెమో నిర్వహిస్తామని గురుకుల పాఠశాల, కళాశాలల సొసైటీ కన్వీనర్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సంస్కృతం, ఫిజికల్ సైన్స్, బయోలాజీ, సోషల్ సైనెన్స్, మాథ్స్, (ఇంటర్)బాటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, సబ్జెక్టులు బోధించేందుకు అనుభవజ్ఞులైన అధ్యాపకులు కావాలని ఆయన తెలిపారు. వివిధ పాఠశాల,కళాశాలలో ఖాళీలను అనుసరించి బోధన అనుభవం వారి ప్రతిభ ఆధారంగా నియామకం చేపదుతామని వారు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 31 నతమ దరఖాస్తులను సమీప పాఠశాల, కళాశాలలో కానీ ఎర్రగట్టు గుట్ట హసన్‌పర్తి పాఠశాల,కళాశాలలో సమర్పించాల్సిందిగా గురుకుల సొసైటీ కన్వీనర్ రామారావు సూచించారు.

# నల్లబెల్లికి ఆర్‌టిసి బస్సు పునరుద్ధరణ

**వర్ధన్నపేట/ప్రజాపక్షం:** వరంగల్ నుంచి వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామానికి వయా పంతిని మీదుగా ఆర్టీసీ బస్సు సర్వీసును అధికారులు పునరుద్దరించారు. కరోనా సమయంలో ఈ బస్సును బొల్లికుంట మీదుగా మళ్లించగా, ఇటీవల అక్కడ సీసీ రోడ్డు పనుల వల్ల సర్వీసులు పూర్తిగా నిలిచిపోయాయి. రవాణా సౌకర్యం లేక విద్యార్థులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, వ్యాపారులు మండల కేంద్రానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామస్తుల సమస్యలపై దళిత రత్న అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పీ రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో వరంగల్ ఆర్టీసీ డిఎంకు వినతి పత్రం సమర్పించారు.దీనిపై సానుకులంగా స్పందించిన డీఎం వయా పంతిని గ్రామం మీదుగా లోకల్ బస్సును పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.బస్సు రాకపై గ్రామ ప్రజలు హ ర్షం వ్యక్తంచేయగా, స్పందించిన ఆర్టీసీ అధికారులకు మహేందర్ మాదిగ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బాల్యవివాహాలు నిర్మూలించడం మనందరి బాధ్యత

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** బాల్యవివాహాలను నిర్మూలించడం మనందరి బాధ్యత అని, తహశీల్దార్ అండాలు అన్నారు. మంగళవారం మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని గల గ్రామపంచాయతీ కార్యాలయంలో 99వ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంలో మహిళా సంక్షేమ వారోత్సవా లు, బాల్యవివాహ రహిత తెలంగాణ కార్యక్రమం సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, సర్పంచ్ రామకృష్ణ అధ్యక్షత వహించారు. తహశీ ల్దార్ అండాలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, బాల్య వివాహాల వివాహ రహిత నిర్మూలకై, మహిళలు ముందుకు సాగాలని ఆమె అన్నారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల బ్రతికే ఆగమై అవకాశాలు ఉన్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపర్డెంట్, సీతారాం నాయుడు, ఐసిడిఎస్ సూపర్ వైజాగ్ వాణి, మిషన్ శక్తి విభాగం హేమలత ఉప సర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, ఏఎన్ఎం సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మిత్రునికి రూ.70వేల ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ఇటీవల గుండెకు సంబంధించిన బైపాస్ సర్జరీ చేసుకుని తన పెద్ద కుమారై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నమస్తే తెలంగాణ పాత్రికేయులు, 198485 పూర్వ విద్యార్థి అయిన తేలుకుంటిమురళికి రూ.70వేల ఆర్థిక సహాయం అందించి తామున్నామని పూర్వ విద్యార్థులు ఆర్థిక భరోసా కల్పించారు. ఇందులో ప్రముఖ పారిశ్రామిక వేత్త హరిచరణ్ రాజు రూ.20వేలు, ఎన్ఆర్ఐ శ్రీనివాస్ 10వేలు, శివకుమార్ రూ.10వేలు, తదితర మిత్రులు కలిసి ఈ ఆర్థిక సహాయం అదించి మురళికి అండగా నిలిచారు. దీంతో మురళి తన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు వెంకట కేశవర్ధన్, యాదగిరి, వేణుగోపాల్, పాల్గొన్నారు.

## 5 రోజుకు చేరిన విబిఎల నిరవదిక సమ్మె

ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఎస్‌సీఈఆర్పి) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐకెపి వీవోఏల సంయుక్త రాష్ట్ర కమిటి పిలుపునిచ్చిన శాంతియుత నిరవధిక సమ్మె గూడూరు ఎంపిడివో కార్యలయంలో మంగళ వారం ఐదు రోజుకు చురుకుంది.రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఈ సమ్మెలో భాగంగా వీవోఏలు పెద్ద సంఖ్యలో పాల్గోని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా నాయకలు మాట్లాడుతూ వీవోఏలు గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాల బలోపేతం సంక్షేమ పథకాల అమలు పేద కుటుంబాల అభివృద్ధికి కీల కంగా పనిచేస్తున్నప్పటికి తమకు తగిన గుర్తింపు వేతనాలు అభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీవోఏలకు కనీస వేతనంగా నెలకు రూ 20 వేలును అమలు చేమాలని తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ కల్పించాలని అర్హు లైన వీవోఏలకు పదోన్నతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విధుల నిర్వహణకు అవసర మైన ట్యాబ్‌లు సామాజిక ఆరోగ్య భద్రత కల్పిస్తూ జీవో నెంబర్ 58 ను సవరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లపై వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని లేదంటే సమ్మెను మరింత ఉద్ధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈరోజు సమ్మెలో నాయకలు మల్లెబోయిన శ్రీలత పోలే యాకయ్య దారం శ్రీలత కుమారస్వామి కళ్యాణ్ సబిత వెంక టేశ్వర్లు రాధా తదితరులు పాల్గోన్నారు.

## అంతర్జాతీయ క్రీడాకారిణి సిక్కిరెడ్డిని స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రజాపక్షం/మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లాకు చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి సిక్కిరె డ్డిని స్ఫూర్తిగా తీసుకుని బ్యాడ్మింటన్ క్రీడలో జిల్లా పేరు నిలబెట్టాలని బాడ్మింటన్ అసోసియేషన్ అధ్య క్షులు డాక్టర్ ఎం. జితేందర్‌రెడ్డి జిల్లా క్రీడాకారు లకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక గిరిజన భవన్ లో జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ క్రీడలను అసో సియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఈ క్రీడలలో మహ బూబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన క్రీడాకారులు సింగిల్స్ మరియు డబుల్స్, విభా గాల్లో పాల్గొంటున్నారని, ఇక్కడ ఎంపికైన క్రీడాకా రులు రాష్ట్రస్థాయిలు పోటీలకు అర్హత సాధిస్తారని తెలిపారు. మహబూబాద్ క్రీడలకు పుట్టినిల్లు అని, మహబూబాద్ జిల్లా అంతర్జాతీయ క్రీడాకా రిణి సిక్కిరెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కొమ్ము రాజేందర్, వెంకటేశ్వర్లు, మురళి, సతీష్, కోటిరెడ్డి,, కృష్ణ, శ్యాం కుమార్, మట్టపల్లి భాస్కర్, రమేష్ చారి, ఆనంద్ పాల్గొన్నారు

## అంజనేయస్వామి ఆలయానికి 24వేలు వితరణ

ప్రజాపక్షం/నర్సింహులపేటః మండల కేంద్రం లోని గంగాదేవి ఆలయ సమీపంలోని పిచ్చిరాం తండా క్రాస్ రోడ్డ్ వద్ద ఇటీవల వెలసిన అంజ నేయ స్వామి ఆలయానికి దాతలు 24వేల రూపా యాలను అందించారు.మండల కేంద్రానికి చెందిన ఆకుతోట సంపత్,ఆకుతోట నారాయణ,రేఖ నర్స య్యలు,కొమ్ములవాంచ గ్రామానికి చెందిన తోట సురేష్ నూతన ఆలయ నిర్మాణంలో భాగంగా తమ వంతు సహాయం చేశారు.అందులో భాగంగా గ్రానైట్ నిర్మాణానికి 24వేల రూపాయాలను ఆలయ నిర్వహకుడు అలువాల రవికి అందిం చారు.ఇంకా ఎవరైనా దాతలు ఉంటే తమ వంతు సహాయం అందివాలని కోరారు.

## దేవస్థానం చెర్మన్ వెంటనే పదవి నుండి తొలిగించాలి



ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం: కాళేశ్వరం క్షేత్రంలో కొనసాగుతున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమ గోదావరి నదిలో పుష్కర స్నానాలు ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దర్శ నాలకు వచ్చిన మహిళా భక్తులను వేధింపులకు గురి చేసిన దేవస్థానం చైర్మన్ మోహన్ శర్మను వెంటనే చైర్మన్ పదవి నుండి తొలిగించాలని అతనిపై మహిళా వేధింపు చట్టం కేసు నమోదు చేయాలని కుల సంఘాల జయింట్ యాక్షన్ కమిటీ భూపాలపల్లి జిల్లా చైర్మన్ పీకా కిరణ్ అధికారులను డిమాండ్ చేసారు. కాళేశ్వ రంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, వరంగల్ నుంచి వచ్చిన మహిళ భక్తు లను ఏక వచనం పోకడలతో రావే, పోవే అంటూ భక్తుల మధ్య చైర్మన్ మోహన్ శర్మ కించపరచడం శోచ నీయమని కిరణ్ వివరించారు. అదే అగ్రకులాలకు చెందిన మహిళలను అణగారిన వర్గాలు వేధిస్తే మీరు ఊరుకుంటారా..? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సరస్వతి అంత్య పుష్కరాలను నిర్వహి స్తుండగా మోహన శర్మ లాంటి కీచకుడు దేవస్థానం ప్రతిష్టను అభాసుపాలు చేసే విధంగా ప్రవర్తించిన తీరు పట్ల కిరణ్ ఆక్షేపించారు. ఆలయ దేవస్థానం చైర్మన్ గా ఎస్సీ, ఎస్టీలను నియమించాలని ఈ సందర్భంగా కిరణ్ కోరారు.కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ పదవిలో కొనసా గుతున్న మోహన్ శర్మను ఆ పదవి నుండి వెంటనే తొల గించాలని, మహిళా వేదింపుల కింద కేసు నమోదు చేయాలని లేనియెడల రెండు రోజుల్లో కాళేశ్వరం దేవ స్థానం ఈ ఓ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిర సన కార్యక్రమాలు చేపడతామని పీక కిరణ్ హెచ్చరిం చారు. ఈ సమావేశంలో కుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ అజ్మీరా పూల్ సింగ్ నాయక్,లింగమల్ల నదువలి రావ్ తదితరులు సమావే శంలో పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా



ప్రజాపక్షం/మంగపేట: మండలంలో కమలాపురం గ్రామంలో మంగళవారం కమలాపురం బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ కోశాధికారి పగడాల వెంకట్ రెడ్డి మాతృ మూర్తి పగడాల లక్ష్మమ్మ మృతి చెందగా ఆమె అంతి మయాత్రలో పాల్గొని లక్ష్మమ్మ ఆత్మ శాంతించాలని ఆ కుటుంబ సభ్యులను ఓదార్చిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఇదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి వీర గోని బాలకృష్ణ తల్లి సుగుణమ్మ ఇటీవల కాలంలో మృతి చెందగా బాలకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి వీరగోని సుగుణమ్మ ఆత్మ శాంతి కలగాలని కోరుకు న్నారు అలాగే ఇటీవల కాలంలో వడదెబ్బ తగిలి వెంక టరమణ (హోటల్) మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వెంకటరమణ ఆత్మ శాంతి కలగాలని కోరి ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తకు వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని అన్నారు. ఎండలు విప రీతంగా ఉన్న కారణంగా ప్రతి ఒక్కరు అవసరమైతేనే ఇళ్లలో నుండి బయటికి రావాలని అన్ని రకాల జాగ్ర త్తలు తీసుకొని మజ్జిగ ఓఆర్ఎస్ పాకెట్లను తాగి తగు జాగ్రత్తలను పాటించాలని ఈ సందర్భంగా కాకుల మర్రి లక్ష్మణ్ బాబు ప్రజలకు సూచించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటి కృష్ణ తుమ్మ మల్లారెడ్డి, ఎండి వలీబాబా, పప్పు వెంకట్ రెడ్డి, ఎస్కె కుర్బాన్ అలీ, చిట్టిమల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరు పతి, తాడూరి రఘు, చీకుర్తి సుధాకర్, యాదండ్ల రాజయ్య, పబ్బోజు సత్యనారాయణ చారి, గుడిసేవ నాగేశ్వరావు, తుక్కాని ఉమేష్, భద్రయ్య, బీస్ సాంబయ్య పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ విఫలం



ప్రజాపక్షం/జనగామ : ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. ' రైతు గోసబిజెపి బరోసా'లో భాగంగా మంగళవారం జనగామ మార్కె ట్‌ను సందర్శించారు. ధాన్యం రాసుల వద్ద రైతులు పడుతున్న ఇబ్బందుల్ని పరిశీలించారు. ఈ సంద ర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నిర్లక్ష్యం మూలంగా రైతులు గత రెండు మాసాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొనుగోళ్లకు సంబం దించి ముందస్తు ప్రణాళిక లేకపోవడమే ఇందుకు కార ణమన్నారు. తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, బిజెపి పర్యటన నేపధ్యంలో కాంగ్రెస్ కల్లుతెరిచి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. బిజెపి నాయకులు కొను గోలు కేంద్రాలకు చేరుకోవడానికి ముందే అధికంగా లారీలు తెప్పించి నింపుతున్నారని, గోనే సంచులు ఇవ్వ లేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యేలు వెంకటరమణారెడ్డి, రాకేష్, సూర్య ప్రకాష్,అంజిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి గౌతమ్‌రావు, కొప్పుల బాషా, కిసాన్ మోర్చా అధ్యక్షులు లక్ష్మిన ర్సయ్య,దశమంత్‌రెడ్డి, యుగేందర్, తోకల ఉమారాణి, అంజిరెడ్డి, లక్ష్మారెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత



ప్రజాపక్షం/టేకుమట్లః మండలంలో ప్రజాపాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో బాల్య వివాహం బతుకు ఆగం అనే అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ సరోజన అధ్య క్షత వహించగా ముఖ్యఅతిథులుగా ఎస్సై అమూల్య,మండల విద్యాధికారి సుధాకర్ హాజరై వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు పిల్లల భవిష్యత్తును దెబ్బతీస్తాయాని,చిన్న వయస్సులో పెళ్లిళ్ల వారి విద్యను,ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని తెలి పారు.పిల్లలను పాఠశాలలోనే కొనసాగించడం ద్వారా వారి భవిష్యత్తు బాగుంటుందని సూచించారు.ఉమెన్ హబ్ జెండర్ స్పెషలిస్ట్ అనూష మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి వివరించి సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు.డిసి పియు సోషల్ వర్కర్ కుమార్ కేంద్ర ప్రభుత్వ మిషన్ వాత్స్యల్యపథకం, అక్రమ దత్తతలపై వివరాలు తెలి పారు. చైల్డ్‌లైన్ ప్రతినిధి కళావతి మాట్లడుతూ 18 సంవత్సరాల లోపు బాల్య వివాహం చేయడం చట్ట రీత్యా నేరమని స్పష్టం చేసి పిల్లలకు ఏవైన సమస్యలు ఎదురైతే 1098 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్ల శ్రీని వాస్, ఏపిఎం మంజుల, డీహెచ్‌డబ్ల్యు అనూష,సఖి ప్రతినిధి మాధవి, చైల్డ్‌లైన్ సభ్యులు, భరోసా సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో ఆర్‌డిఓ వెంకటేష్ సేవలు ప్రశంసనీయం

ప్రజాపక్షం/ములుగుః ములుగు జిల్లా అభివృద్ధిలో రెవెన్యూ డివిజ నల్ ఆఫీసర్ వెంకటేష్ సేవలు ప్రశంసనీయమని, ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర విజయవంతం కావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. ములుగు జిల్లాలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్‌కు మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు ఆర్‌డిఓ వెంకటేష్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌డిఓ వెంకటేష్ జిల్లాలో తన విధుల కాలంలో సమ ర్థవంతమైన పరిపాలన అందించారని ప్రశంసించారు. ప్రజా సమ స్యల పరిష్కారంలో చొరవ చూపుతూ ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేశారని తెలిపారు. జిల్లా అభివృద్ధికి ఆయన అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. కొత్త స్థానంలో కూడా ఇదే నిబద్ధత, అంకితభావంతో పనిచేసి మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్‌డిఓ ప్రతాప్, జిల్లా అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడి ఓలు, జూనియర్ అసిస్టెంట్లు, నాలుగవ తరగతి ఉద్యోగులు,అధికా రులు, పాల్గొన్నారు.

## వరి కొయ్యలకు నిప్పు పెట్టకండి

ప్రజాపక్షం/మంగపేట: మండలంలోని సమస్త రైతు సోదరులు ప్రతి సంవత్సరం వరి పంట కోసిన తరువాత రైతులు మిగిలిపో యిన పంట అవశేషాలు వరి కొయ్యలకు నిప్పు పెడుతున్నారు. అలా తగలపెట్టడం రైతులకు నష్టం అని మండల వ్యవసాయ అధి కారి చేరాలు ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు వరి కొయ్యలను ఇలా కాల్చడం చెయ్యడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు భూమిలో ఉన్న సేంద్రీయ కర్బన్ కూడా పోతుంది కాబట్టి రైతు సోదరులు నీళ్ళు పెట్టి వరి కొయ్యలు మురిగిన తర్వాత సూపర్ ఫాస్ఫేట్ చల్లుకుంటే అదే మళ్ళీ మీ భూమికి ఎరువుగా మారి లాభం చేకూతుతుంది. అసలే యూరియా డిఏపి మందు కట్టలకు రేట్లు పెరిగి మాములు రైతులు ఎరువులు కొనలేక పోతున్నారు. కాబట్టి రైతు సోదరులు ఇట్టి విషయాన్ని గమనించి వరి కొయ్యలు కాల్చ కుండా దాన్ని ఎరువుగా మలచుకొని వాతావరణ కాలుష్యం తగ్గిం చవలసిన అవసరం ఉన్నదని రైతులు తొలకరి వర్షంతో వరి కొయ్యల్ని దున్నీ వ్యవసాయంలో తక్కువ పెట్టుబడి పెట్టి అధిక లాభాలు చేకూరే విధంగా రైతులు మెలుకువలు నేర్చుకోవాలని ఎఒ చేరాలు రైతులను కోరారు.

## కొత్తగూడలో బాల్య వివాహాల నిరోధంపై విస్తృత అవగాహన సదస్సు

ప్రజాపక్షం/గూడూరు/కొత్తగూడ: మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ మండల కేంద్రంలోని కొత్తగూడ 3 సెంటర్‌లో బాల్య వివా హాల నిరోధంపై అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్ర మంలో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు బాలికల విద్యా హక్కులు ఆరోగ్య పరమైన సమస్యలు చట్టపరమైన నిబంధనలు వంటి అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్య క్రమానికి ఏసీడీపీవో నీలిమ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు.ప్రతి ఒక్కరూ బాధ్య తగా వ్యవహరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సూపర్వై జర్ రామలక్ష్మి మాధవి అంగన్వాడి టీచర్స్‌లు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని విబిఎల నిరసన

ప్రజాపక్షం/రామాయంపేటః ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ విఓఏలు నిరసనకు దిగారు. గత తొమ్మిది రోజు లుగా నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. ఉద్యోగ భద్రత కల్పించా లని, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విధులు బహిష్కరించి సమ్మె నిర్వహిస్తున్నారు. మంగళవారం తహశీల్దార్ రజనికుమారికి వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం ప్రభుత్వం చెల్లిస్తున్న 5వేల వేతనంతో కుటుంబ పోషణ కష్టసాధ్యంగా మారిం దని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సేవలను గుర్తించి కనీస వేతనం అమలుతో పాటు ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సంక్షేమ సౌక ర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్లు నెరవేరే వరకు తమ పోరాటం కొనసాగుతుందని విఓఏలు స్పష్టం చేశారు.

# నేడు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద రైతు దీక్ష

### ధాన్యం కొనుగోళ్లు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి
### ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్‌:** వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని, ఇందుకోసం గజ్వేల్ మార్కెట్ యార్డ్ వద్ద బుధవారం రైతు దీక్ష చేపడుతున్నట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ పంటలు కొనుగోలు చేయక రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెస్పీ ధర నిర్ణయించడంలో కేంద్రం, ఎంత ధాన్యం పండిందనే నివేదిక కేంద్రానికి ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనట్లు విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉండి కూడా రైతుల వద్దకు బిజెపి రాష్ట్ర నాయకులు వచ్చి మొసలి కన్నీరు కార్చడం సిగ్గుమాలిన చర్యంటూ ఎద్దేవా చేశారు. ఈ నెలాఖరులోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సంబంధిత మంత్రి చెప్పడం దురదృష్టకరం కాగా, రైతులకు మద్దతుగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద బుధవారం రైతు దీక్ష, వంటా వార్పు చేపడుతున్నట్లు చెప్పారు. రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అన్నదాతల సమస్యలు కేంద్ర ప్రభుత్వానికి పట్టవని, కార్పొరేట్లను రక్షించడమే నరేంద్ర మోడీ విధానమని మండిపడ్డారు. ఎండలో రైతులు పిల్ల పాపలతో పడిగాపులు కాస్తున్నారని, వారికి కనీస సౌకర్యాలను కూడా కల్పించలేని దౌర్భాగ్య ప్రభుత్వమని నిలదీశారు. తాము చేపట్టిన రైతు దీక్షకు ఆర్డీవో, కలెక్టర్ రావాలని, అధికారులు చొరవచూపకపోతే రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్లు, మాజీ ఎంపిపిలు, మాజీ జెడ్పిటిసిలు, సర్పంచ్లు, నేతలు బట్టు అంజి రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, రామచంద్రం, అనంతుల ప్రశాంత్, అర్జున్ గౌడ్, జుబేర్ పాషా, పాండుగౌడ్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ రెడ్డి, నర్సింగరావు, శేఖర్, అమరేందర్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

ప్రజాపక్షం/బెజ్జంకిః సమాజంలో సంఘ వ్యతిరేక చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని సిద్దిపేట రూరల్ సిఐ విద్యాసాగర్,ఎస్ఐ తోట తిరుపతి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్టేషన్‌లో రౌడీ షిటర్లకు,సస్పెక్ట్ షిటర్లకు కౌన్సిలింగ్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతలకు భంగం కలిగించే చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడవద్దని స్పష్టం చేశారు.ముఖ్యంగా గ్రామ వివాధాలకు,భైతగాదాలకు,దాడులు,బెదిరింపులు,జూదం,మద్యంసేవించి అల్లర్లు సృష్టించడం,మహిళలను వేధించడం,యువతను తప్పుదోవ పట్టించడం వంటి సంఘ వ్యతిరేఖ చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.అదే విధంగా పాత నేర ప్రవర్తలను విడిచిపెట్టి కుటుంబ సభ్యులతో కలిసి సక్రమ మార్గంలో జీవిస్తూ సమాజంలో మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు.గ్రామాల్లో ప్రజలు ప్రశాంత వాతవరణంలో జీవించేలా పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

## గ్రామ అభివృద్ధి నిధులపై అర్జి

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** మండల పరిధిలోని శివాయపల్లి గ్రామపంచాయతీ నిధులు, వాటిని ఏఏ పనుల నిమిత్తం ఖర్చు చేశారనే పూర్తి వివరాలు వెల్లడించాలని ఎంపిడిఓకు సమాచార హక్కు చట్టంతో వివరాలు తెలపాలని మంగళవారం శివాయ పల్లి గ్రామ యువకులు అర్జీ వేశారు. గ్రామ అభివృద్ధి కోసం వచ్చిన నిధుల వివరాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని యువకులు తెలిపారు. పనుల వారీగా చేసిన ఖర్చులు, మంజూరైన పనులు, పూర్తయిన పనులు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలు ఇవ్వాలని కోరారు. గ్రామ అభివృద్ధి పేరుతో వచ్చిన నిధులు ఎలా వినియోగించారో ప్రజలకు తెలియజేయడం అధికారుల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి ప్రవీణ్, కుక్కల అంజయ్య, చిలకముక్కు మల్లేశం, చిలకముక్కు వెంకటేశం, దండు చంద్రయ్య, దండు బేత్తయ్య, కుక్కల శ్రీను, చిలకముక్కు సత్యయ్య, సాయిలు తదితరులు ఉన్నారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

### మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొప్పుల లక్ష్మి



**ప్రజాపక్షం/అల్లాదుర్గంః** మండల పరిధిలో గల చిల్వర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి కలిసి మంగళవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర క్వింటాల్‌కు 3,699 రూపాయలు చెల్లిస్తుందన్నారు. ఎకరాకు 10 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవచ్చని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు సద్వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి, డిసిసి జిల్లా కార్యదర్శులు అంజా గౌడ్, బాలకిషన్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం, సర్పంచ్లు వీరన్న శంకర్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు సాయిబాబా, కొంక శ్రీశైలం, మహేష్, జైపాల్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్ నాయక్, ప్రభు, రఘువీర్, సంగమేశ్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సెక్రటరీ శివ గౌడ్, సంపత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కవిత తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

### రాష్ట్ర సుతారి సంఘం అధ్యక్షుడు దరిపల్లి చంద్రం

**ప్రజాపక్షం/సిద్దిపేటః** నిన్న కాక మొన్న పార్టీ పెట్టిన టిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల కవిత సుతారి మేస్త్రీలను అవమాన పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ సుతారి సంఘం అధ్యక్షుడు దరిపల్లి చంద్రం అన్నారు.సెంట్రింగ్ కార్మికుల మహాసభకు వెళ్లిన కవిత సుతారి హటావో సెట్రింగ్ బచావో అని వ్యాఖ్యానించడాన్ని నిరసిస్తూ మంగళవారం సిద్దిపేట గాంధీ చౌరస్తా వద్ద కవిత దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.అనంతరం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ అధినేత కవిత సెంట్రింగ్ కార్మికులకు మద్ధతు పలకడం తప్పు కాదని కానీ మేస్త్రీ హటావో సెంట్రింగ్ బచావో అని అంటూ వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు.ఇప్పటికైనా కవిత కవిత తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని సుతారి మేస్త్రీలకు క్షమాపణలు చేప్పాలని లేని పక్షంలో 14 రకాల కార్మికులంతా ఏకమై పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## ఆంజనేయస్వామి ఆలయానికి విరాళం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం లింగోజిగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి బీజేపీ సీనియర్ నాయకులు మురళీధర్‌యాదవ్ రూ. 10వేల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు మురళీధర్‌యాదవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమృతఅశోక్‌గౌడ్, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు మిల్లులకు తరలింపు

### మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**ప్రజాపక్షం/మెదక్ :** మెదక్ జిల్లాలో ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు జరుగుతుందని, ఎప్పటికప్పుడు, మిల్లులకు ధాన్యం తరలింపు చేస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ధాన్యం కొనుగోలు వరకు 2,65,639,880 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 54,885 మంది రైతుల నుండి కొనుగోలు చేసి 38,402 మంది రైతుల అకౌంట్లో 423,52 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు యుద్ధప్రాతిపదికన అధికారులు పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా మిల్లర్లు, రవాణా విభాగాలు సమన్వయం తో పని చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తూ , లోడింగ్ అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.

## బాల్యవివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి: డిఆర్‌ఒ రాజేశ్వర్




**ప్రజాపక్షం/మెదక్ :** ప్రజాపాలన 99 రోజుల ప్రణాళిక భాగంలో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బాల్య వివాహం బతుకు ఆగమని నినాదంతో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనిసెఫ్ ప్రతినిధి డేవిడ్ రాజు బాల్యవివాహాల గురించి వాటి నివారించడంలో బాల్య వివాహ నిరోధక అధికారుల పాత్ర గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా హాజరైన డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, డిఆర్‌డిఏ శ్రినివాసరావు, డిఎంఎచ్ఓ శ్రీరామ్, డిపిఓ, యాదయ్య నర్సాపూర్ మున్సిపల్ చర్మన్ విచ్చేసి మెదక్ జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఇంచార్జి డిడబ్ల్యుఓ స్వరూప రాథోడ్ మాట్లాడుతూ బాల్య వివరాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత వహించాలని, మెదక్ జిల్లాని బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, ఒకవేళ బాల్య వివాహాలు జరిగితే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మెడికల్ డిపార్ట్‌మెంట్ సూపర్వైజర్లు పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సంఘ సేవకులు తిరుమలయ్య మృతి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల కేంద్రానికి చెందిన సంఘ సేవకులు కైరం కొండ తిరుమలయ్య (85) మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు భార్య ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు. నిజాంపేట గ్రామానికి బాల వికాస్ వాటర్ ప్లాంట్ గది నిర్మాణం కోసం రూ.2లక్షలు విరాళంగా అందజేశారు. తిరుపతి బీడీ కంపెనీ వ్యవస్థాపకులు. ఆయన మృతికి పలువురు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చికోటి వెంకటేశం, జీడి తిరుపతి గౌడ్, బజార్ స్వామి గౌడ్, చల్మేటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలు కాల్చితే కాలుష్యం..కలియదున్నితే భూసారం

### మండల వ్యవసాయ అధికారి స్రవంతి



**ప్రజాపక్షం/మనోహరాబాద్‌ః** వరి కోతలు ముగిసిన తర్వాత పొలాల్లో మిగిలిపోయే వరి కొయ్యలను,గడ్డిని దహనం చేయడం వల్ల భూమికి,పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని మండల వ్యవసాయ అధికారి స్రవంతి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మనోహరాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ అధికారి స్రవంతి మాట్లాడుతూ అవగాహన లేమితో రైతులు చేస్తున్న ఈ చిన్న పొరపాటు భవిష్యత్తులో పెద్ద నష్టాలకు దారితీస్తుందని, పంట వ్యర్థాలను కాల్చడం వల్ల మట్టిలో తేమ మొత్తం ఆవిరైపోతుందని తెలిపారు. భూమికి అవసరమైన సేంద్రియ కర్బనమ్, నత్రజని, భూస్వారం పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలు మంటల్లో కాలిపోయి వృథాగా ఆవిరైపోతాయన్నారు. మంటల వేడికి భూమిపై పొరల్లో ఉండి పంటకు మేలు చేసే ఎన్నో సూక్ష్మజీవులు, వానపాములు మరణిస్తాయన్నారు. పొలాల్లో తిరిగి పాములు, ముంగిసలు, ఉడుములు వంటి పర్యావరణానికి మేలు చేసే జీవరాసులు సైతం కాలి బూడిదవుతాయన్నారు. దీంతో నేల గట్టిపడి తదుపరి పంట వేయడానికి భూమిని దున్నడం కష్టమవుతుందన్నారు. మగిళ్లను కాల్చడం వల్ల విపరీతమైన పొగ బూడిద గాలిలో కలిసిపోయి వాయు కాలుష్యం పెరుగుతుందన్నారు. ఈ కాలుష్యం వల్ల చిన్న పిల్లలు, వృద్దులకూ ఊపిరితిత్తుల సమస్యలు,ఆస్తమా వంటి తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయని, అంతేకాకుండా పక్క పొలాల్లోని పంటలకు మంటలు వ్యాపించి పెను ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. రైతులు వరి కొయ్యలను కాల్చకుండా వ్యవసాయ యంత్రాలతో వాటిని చిన్న ముక్కలుగా చేసి, పొలంలో నీరు పెట్టి ట్రాక్టర్, రోటావేటర్ లేదా కేజీ విల్ చక్రాలతో కలియ దున్నాలని, దీనికి ఎకరాకు 50 కేజీల సింగిల్ సూపర్ఫాసేట్ లేదా వేస్ట్ డీకంపోజర్ ను వాడితే రెండు మూడు రోజుల్లో వరి కోయలు కుళ్లిపోయి ఎకరానికి దాదాపు టన్ను వరకు అత్యంత విలువైన సేంద్రియ ఎరువులు తయారవుతాయి అన్నారు. దీనివల్ల తదుపరి పంట దిగుబడి ఐదు నుంచి పది శాతం వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. కాబట్టి రైతులు వరి మాగిళ్లను కాల్చడం మానేసి భూమిలో కలయదున్ని భూసారాన్ని పెంచుకోవాలని సూచించారు.

## ఆయిల్‌పామ్ పంట రైతులకు వరం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఆయిల్‌పామ్ పంట రైతులకు వరంలాంటిదని మండల వ్యవసాయాధికారి లావణ్య అన్నారు. మంగళవారం మండలంలోని దొంతి గ్రామపంచాయతీలో పంట మార్పిడి, ఆయిల్‌ఫాం పంట ఆవశ్యకత దిగుబడులు అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించారు. ఏఓ మాట్లాడుతూ పంట సాగుకు ప్రభుత్వం సబ్సిడిలో 200రూపాయల మొక్కను రూ. 20కే అందిస్తుందని, 80శాతం డ్రిప్, అంతర పంటలు వేసుకోవడానికి ఎకరాకు రూ. 4250 నగదు, అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు అధిక ఆదాయం పొందే పంటలు సాగుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మౌనికమురళీకృష్ణ, ఆయిల్‌పామ్ కంపెనీ డైరెక్టర్ శ్రీరంగ నాయకులు, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి, లీవ్‌ఫాం కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# భూములకు రక్షణ కల్పించేంత వరకు ఉద్యమిస్తాం..

## గోదావరి ముంపు బాధితులను ఆదుకోవాలి

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి

**ప్రజాపక్షం/ములుగుః** భూములకు రక్షణ కల్పించే వరకు ఉద్యమిస్తామని, శాశ్వత పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువస్తామని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటూరునాగారం మండలంలోని ముళ్ళకట్ట నుండి రామన్నగూడెం వరకు ఉన్న కోట్లాది రూపాయలు విలువ చేసే వ్యవసాయ భూములు గోదావరి నీటి గర్భంలో కలిసిపోతుందన్నారు. ప్రతి వర్షాకాలంలో నీటి వరద వలన వేలాది మంది రైతులు వ్యవసాయాన్ని కోల్పోవడంతో పాటు వారి విలువైన భూములు నీటిలో కలిసిపోవడం జరుగుతుందన్నారు. గోదావరి వరకు ప్రతి ఏటా మట్టి ఒర్లిపోయి వ్యవసాయ బోర్లు సైతం కాలగర్భంలో కలిసిపోవడం బాధాకరమన్నారు.

పాదయాత్ర చేపడుతాం..

గోదావరి నది ప్రవాహానికి ఒర్లిపోతున్న వ్యవసాయ భూముల రక్షణ కోసం ముళ్ల కట్ల నుండి రామన్న గూడెం వరకు పాదయాత్ర చేపడుతామని లక్ష్మీ నర్సింహరావు అన్నారు. భూముల రక్షణ కోసం కాంక్రీట్ వాల్ నిర్మించాలని రైతులతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే ఏటూరునాగారం నుండి హైదరాబాద్ వరకు కూడా పాదయాత్ర చేసేందుకు వెనుకాడబోమన్నారు. జూన్ మాసంలో అనేక ఉద్యమాలకు కార్యాచరణ చేపడతామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి వరదకు కోల్పోతున్న భూములకు రక్షణ కల్పించాలని, లేని పక్షంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉద్యమాలతోనే సమాధారం చెబుతామన్నారు. రైతుల కష్టాలు రైతు బిడ్డగా నాకు తెలుసునని, వేలాది ఎకరాలు భూమి గోదావరిలో కలిసిపోతున్నా ఇరిగేషన్ శాఖ, ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అవసరం అయితే మంత్రి సీతక్కను కలిసి సమస్యను వివరించుతామన్నారు. రైతుల కోసం ఎలాంటి బేషజాలకు పోయేది లేదని, సమస్య పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎగ్గడి కోటయ్య, సాయిని మహేష్, అల్లి చిట్టి, బిఆర్ఎస్ నాయకులు వలి బాబా, యలవర్తి శ్రీనివాస్, కావిరి చిన్ని కృష్ణ, తాడూరి రఘు, తాటి కృష్ణ, కూనూరు అశోక్, దడిగల సమ్మయ్య, తుమ్మ మల్లారెడ్డి, గడదాసు సునీల్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

## సర్పంచ్ బిల్ల యాదగిరి

**ప్రజాపక్షం/వేలేరు :** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మహిళా సంఘాలకు ఎన్నో రాయితీలను అందిస్తూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృక్పధంతో కృషిచేస్తోందని వేలేరు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు.మంగళవారం వేలేరు మండలకేంద్రంలోని మహిళా సమాఖ్యభవనంలో ఎపిఎం అనిత ఆద్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో బాగంగా మహిళావారోత్సవాల సంధర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅథిధిగా హాజరై మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేసిందని ఎన్నో రాయితీలు కల్పిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతోందని ఈసంక్షేమపథకలాను మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి,ఎపిఎం అనిత,సిసి నాగమణి,కార్యదర్శి సంపత్ మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు జీలుగను సద్వినయోగం చేసుకోవాలి: ఎఒ కవిత.

**ప్రజాపక్షం /వేలేరు :** వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో వేలేరు మండల రైతులు మీమీపోలాలలో జీలుగను వేయాలని మండల ఎఒ కవిత మంగళవారం మండలరైతులకు పలు సూచనలు చేశారు.ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సగం ధరకే జీలుగను అందించడం జరగుతోందని కావలసిన వారు మీసమీపంలోని ఎఇఒలను సంప్రదించాలి కోరారు.జీలుగను వేయడం వలన భూసారం పెరుగుతోందని జీలుగ వేసిన తరువాత పొలంలో 4045 రోజులలో పూత దశలో భూమిలో కలియ దున్నాలని దీనివలన భూమియొక్క సారం పెరుగుడమే కాకుండా భూమికి కర్బన పదార్థం అందుతుంది నీటిని నిలువ చేసుకొనే సామర్థ్యం పెరుగుతోందని రసానిక ఎరువులు 10 నుండి 15 శాతం తగ్గుతోందని తెలిపారు జీలుగ కావలసిన వారు మీయొక్క పట్టాదారు పాసు బుక్కు ,ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని మీసమీప రైతువేధికల లోని ఎఇఒలను,మండలకేంద్రంలోని ఎఒ ను సంప్రదించాలని కోరారు.

# గో టు విలేజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## మాదిగ యువత వర్గీకరణ ఫలాలను సద్వినయోగం చేసుకోవాలి.

**ప్రజాపక్షం/వేలేరు :**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గో టు విలేజ్ కార్యక్రమంలో బాగంగా మంగళవారం వేలేరు మండలకేంద్రంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు,మద్దెలగూడెం సర్పంచ్ హనుమకొండ మనోజ్ ఆద్వర్యంలో మండల సమావేశం నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్యఅథిధిగా ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి బొడ్డు శాంతిసాగర్ మాదిగ మండలఇంచార్జ్ మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణమాదిగ గారి పోరాట ఫలితంగా ఎస్‌సీల సాధించుకున్న వర్గీకరణ ఫలాలను గ్రామంలో చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులు మళ్లీ చదువుపై దృష్టిసారించి చదువుకోవాలని ఉత్సాహంతో ఉన్న యువతకు



ఎఆర్‌పిఎస్ అండగా నిలబడుతోందని తెలిపారు కార్యక్రమంలో ఎంఎస్‌పీ మండల అధ్యక్షడు కనుకం రాజయ్యమాదిగ,అధికారప్రథినిధి రామంచ యేసు,ఎంఎస్‌పి మండలప్రధానకార్యదర్శి అక్కల శంకర్,ఎంస్‌పి మండల ఉపఅధ్యక్షుడు జోగు మల్లయ్య, రాంబాబు, గొర్రె నవీన్, కొయ్యడ వెంకటస్వామి, గడ్డమీద శ్రీనివాస్,జి ల్లెల్ల మహెందర్, రవి, అనీల్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం చట్టవిరుద్ధం



## అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** బాల్య వివాహం చట్టవిరుద్ధమని భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కాళేశ్వరంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ మాట్లాడుతూ, బాల్య వివాహం చట్టవిరుద్ధమని, ఇది పిల్లల హక్కులను ఉల్లంఘించే సామాజిక దురాచారమని తెలిపారు. పిల్లలకు విద్య, ఆరోగ్యం, సురక్షితమైన భవిష్యత్తు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చట్ట ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం జరగాలని తెలిపారు. బాల్య వివాహాల వల్ల ఆరోగ్య సమస్యలు, చదువు నిలిచిపోవడం, గృహ హింస, పేదరికం పెరిగే ప్రమాదం ఉందని వివరించారు. భారతదేశంలో అమల్లో ఉన్న బాల్య వివాహాల నిషేధ చట్టం2006 ప్రకారం బాల్య వివాహాలు నిర్వహించిన వారిపై రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదారూ.1,00,000 వరకు జరిమానా లేదా రెండూ విధించబడతాయని హెచ్చరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 1098 చైల్డ్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి, భరోసా ఎస్ఐ స్వప్న కుమారి, సీడీపీఓ, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు, పురుషులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే లక్ష్యంగా అడుగులు....

## బాల్య వివాహాల నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన ఈ సమవేశానికి అంగన్వాడి టిచర్ జక్కుల మంగమ్మ అధ్యక్షత వహించగా గ్రామ సర్పంచ్ సునీత కొమ్మాలునాయక్ ముఖ్యఅతిథిగా పాల్గోన్నారు. ఈసందర్భంగా సర్పంచ్ సునీత కొమ్మాలునాయక్ మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక సమస్య అని పేర్కోన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు సరైన విద్యను అందించి చట్టబద్ధ వయస్సు వచ్చిన తరువాతే వివాహాలు జరిపించాలని సూచించారు.బాల్య వివాహాల వల్ల ఆరోగ్య విద్యా మరియు ఆర్థిక సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని వివరించారు.గ్రామస్థులు మహిళా సంఘూలు యువత కలిసి బాల్య వివాహాలను అరికట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఏఎన్ఎం సిబ్బంది ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు గ్రామ పెద్దలు మహిళలు పాల్గోన్నారు.ఈకార్యక్రమంలో అనిత రమా ప్రకృత సువర్ణ ప్రమీల రాధిక మంజుల తదితరులు పాల్గొన్నారు. .

# దేశంలోనే ఆదర్శ గ్రామంగా నిలపడమే లక్ష్యం..

**ప్రజాపక్షం/ములుగుః** ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండల పాపాయిపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధి కొరకే ఆ కుటుంబమే బాధ్యతలు తీసుకొని నాడు ఏకగ్రీవంగా సర్పంచ్‌గా పదవి బాధ్యతలు మందల లక్ష్మి ఐదు సంవత్సరాలు సర్పంచ్ హోదాలో ఉండి గ్రామ అభివృద్ధి కొరకు ఆ కుటుంబం మొత్తం లక్షల్లో ఖర్చు చేసి నిధులు కూడా ప్రభుత్వం తీసుకువచ్చి గ్రామ అభివృద్ధిని చేసే బాధ్యత తీసుకున్నారు. అనంతరం నేడు సూడి సుఖేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ తమ్ముడు మరల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏకగ్రీవంగా ఎన్నికై అతను కూడా గ్రామాభివృద్ధి కొరకు పాటుపడుతున్నారు. ఆ కుటుంబం గ్రామంలో ఇప్పటి వరకు కూడా గంగదేవిపల్లి లాగా ఉండే విధంగా చేయాలనే ఉద్దేశ్యంతో అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి సొంత నిధులు కూడా గ్రామ అభివృద్ధి కొరకు పెడుతున్నారు. ఇలాంటి కుటుంబం ఏ జిల్లాలో కూడా లేదని ఆ గ్రామస్తులు అంటున్నారు. బిటి రోడ్డు రెండు కోట్లతో పాపయ్యపల్లి నుండి నర్సాపూర్ రోడ్డు వరకు ఏర్పాటు చేసి అభివృద్ధిలో ముందుండి రోడ్లు పూర్తి చేశారు.అలాగే వర్షాకాలం రావడంతో ఎక్కువ వర్షాల వలన పాపాయిపల్లికి పోవాలంటే వరద అడ్డం ఉండేది.



ఇలా ఆ గ్రామాలలో నివసించే ప్రజలు చాలా సంవత్సరాలు ఇబ్బంది పడ్డారు. అది చూసిన స ర్పంచ్ సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సీతక్క చొరవతో నాలుగు కోట్లతో బ్రిడ్జి కల్వర్టు ఏర్పాటు చేసి ప నులు కూడా ప్రారంభిం చారు. ఈ పనులు పూర్తి కావడంతో తాపేపల్లి గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లే కుండా బ్రిడ్జి మీద నుండి ప్రయాణం చేయవచ్చు. ఇలా ఆ కుటుంబం అనేక విధాలుగా గ్రామంలో నుండి అభివృద్ధి చేస్తూ ఎన్నికల సమయంలో ఎన్నికలు లేకుండానే ఆ కుటుంబం నుండి ఎవరో ఒకరు బాధ్యతలు తీ సుకొని గ్రామ అభివృద్ధి కొరకు ఆ కుటుంబం నుండి స ర్పంచ్గా ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామాన్ని అభివృద్ధి చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటి వరకు కూడా గంగాదేవిపల్లె కన్నా ఎక్కువ అభివృద్ధి చేశారని గ్రామస్తులు అన్నారు.

# రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నందగోకులం గ్రామంలో మంగళవారం గౌడ కులస్తుల ఆరాధ్య దైవ మైనటువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని మహామునిల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి గౌడ కులస్తులే కాకుండా ఇతర గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎల్లమ్మ తల్లి కృపకు పాత్రులు ఆయ్యారు. అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు మాజీ సర్పంచ్ బుర్ర బాల్ నరసవ్వ, బుర్ర సంతోష్ గౌడ్, రంజిత్ గౌడ్, సంతోష్ గౌడ్, ఎల్లా గౌడ్, మల్లేష్ గౌడ్, భాస్కర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ సంఘం నాయకుడికి పరామర్శ

**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో కమలాపురం గ్రామంలోని అంబేద్కర్ సంఘం సీనియర్ రాష్ట్ర నాయకులు దామెళ్ల రత్నాకర్ తల్లి కమలమ్మ ఇటీవల మృతి చెందాగా మంగళవారం 5వ రోజు సందర్భంగా కమలాపురంలోని వారి స్వ గృహంలో కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ అంబేద్కర్ సంఘం తరపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి తల్లి కమలమ్మ చిత్ర పటానికి పుష్పంజలి ఘటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, యెంపెల్లి సమ్మయ్య, పల్లె శోభన్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్,



డివిజన్ అధ్యక్షులు బసరికాని హరికృష్ణ, మంగపేట మండల అధ్యక్షులు యెంపెల్లి వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి బోడ రామచంద్రం, కమలాపురం గ్రామం అధ్యక్షులు దాసరి బుజ్జి , మంగపేట మండల నాయకులు బాసారి కాని నాగార్జున, జంగం బాను, గోమాసు లక్ష్మి, నారాయణ పాల్గొన్నారు.